క్లుప్తంగా

'గృహజ్యోతి'కి ఆధార్, రేషన్ నంబర్లు ఇవ్వండి

సత్తుపల్లి/పెనుబల్లి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న గృహజ్యోతి పథకానికి లబ్ధిదారుల ఎంపికకు ఆధార్, రేషన్‌కార్డు నంబర్లను విద్యుత్ మీటర్ రీడింగ్ తీసేందుకు వచ్చే సిబ్బందికి ఇవ్వాలని విద్యుత్‌శాఖ డీఈఈ ఎల్.రాములు సోమవారం తెలిపారు. అద్దెకు ఉంటున్న వారు కూడా రేషన్‌కార్డు, ఆధార్ నెంబర్లు ఇవ్వాలని తెలిపారు. సత్తుపల్లి డివిజన్ లోని విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్‌శాఖకు సహకరించాలని కోరారు.

ఇసుక లారీ, ట్రాక్టర్ స్వాధీనం

చింతకాని: మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామ సమీపంలో ఆంధ్రా నుంచి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఖమ్మం నగరానికి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు సోమవారం పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అలాగే చినమండవ మున్నేరు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను కూడా జగన్నాథపురం గ్రామ సమీపంలో పట్టుకుని సీజ్ చేసి ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

బాధితుడికి చేయూత

కొణిజర్ల: మండలంలోని గుబ్బగుర్తి గ్రామానికి చెందిన దావా ప్రకాశ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఖమ్మంలో చికిత్స పొందుతుండగా గ్రామానికి చెందిన సూర్యోదయ సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రకాశ్‌ను పరామర్శించి రూ.30 వేలు ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఎన్నికల కో ఆర్డినేటర్‌గా ఫక్రుద్దీన్

వేంసూరు: ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గం ఎన్నికల కో ఆర్డినేటర్‌గా వేంసూరు గ్రామానికి చెందిన ఎండీ. ఫక్రుద్దీన్ నియామకమయ్యారు. ఎన్నికల కో ఆర్డినేటర్‌గా ఎంపికైన ఫక్రుద్దీన్‌కు కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.

నాయకుల నిరసన

వైరా: ఖమ్మం సీపీ వ్యాఖ్యలను నిరసిస్తూ నిరశిస్తూ సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో సోమవారం వైరాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. పార్టీ రాష్ట్రనాయకులు ఆవుల అశోక్, సివై.పుల్లయ్యలను రౌడీ షీటర్లుగా అభివర్ణిస్తూ అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. నాయకులు కంకణాల అర్జునరావు, బాబు, పాశం అప్పారావు, దర్గయ్య, భద్రయ్య, జానీమియా, డి శ్రీనివాసరావు, నునావత్ నీల, బర్ల ప్రతాప్ పాల్గొన్నారు.
తల్లాడ: సీపీఐ ఎంఎల్ ఆధ్వర్యంలో మండలంలోని అన్నారుగూడెంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి డి.శ్రీనువాసరావు, జానీ రత్నం, పుల్లమ్మ పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ

కారేపల్లి: కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి 1993 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఖమ్మంలోని మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంకు రూ.15 వేల విలువైన నిత్యావసర సరుకులు వితరణ చేశారు. హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ ట్రస్టు ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కందుల ప్రసాద్, నక్క వినయ్‌సాగర్, రవి, శ్రీనివాసరావు, రవి, పిచ్చయ్య, సోందూ సాహెబ్, మధురవాణి, నిర్మల, నాగమణి, ఆంధ్రజ్యోతి, రాంబాయి పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

కారేపల్లి: కారేపల్లి క్రాస్ రోడ్డులోని సింగరేణి ఎక్సైజ్ కార్యాలయంలో మంగళవారం వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ జుల్ఫికర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కేసులలో పట్టుపడిన వాహనాలను ఉన్నతాధికారుల ఆదేశాలతో బహిరంగ వేలంలో వేయడం జరుగుతుందన్నారు.

'ఉపాధి' ప్రజావేదిక

కల్లూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ఉపాధి హామీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పనుల్లో లోపాలు వేదిక దృష్టికి రాగా రూ.75 వేలు నగదును రికవరి చేయాలని అదనపు పీడీ శిరీష ఆదేశించారు. ఎంపీడీఓ రవికుమార్, ఈజీఎస్ ఏపీఓ హేమమాలిని, విజిలెన్స్ సూపరింటెండెంట్ శాస్త్రి ఉన్నారు.

ఏటీఎం కార్డు ఏమార్చి ఖాతాలో నగదు మాయం

సత్తుపల్లి టౌన్ : ఏటీఎం కార్డు ఏ మార్చి ఖాతాలో నగదు మాయం చేసిన ఘటన సత్తుపల్లిలో సోమవారం ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని రేజర్ల గ్రామానికి చెందిన చప్పల నాగేశ్వరరావు జనవరి 24న సత్తుపల్లి ఎస్‌బీఐ బ్రాంచ్ పక్కన గల ఏటీఎంకు నగదు డ్రా చేసేందుకు వచ్చాడు. కార్డుతో డబ్బులు తీయరాక పోవడంతో అక్కడున్న ఓ వ్యక్తిని తీసివ్వమని ఏటీఎం కార్డు ఇచ్చి పిన్ నంబర్ చెప్పాడు. అతను కార్డును ఏమార్చి వేరే ఏటీఎంలో పెడితే డబ్బులు వస్తాయని చెప్పి వెళ్లిపోయాడు. అయినా ఏటీఎంలో డబ్బులు రాకున్నా తన ఖాతా నుంచి రూ.20 వేలు పోయినట్లు మెసేజ్ వచ్చింది. ఈ మేరకు సోమవారం రాత్రి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రక్షణ గోడలపై పట్టింపేదీ..?

- ప్రమాదాలకు నిలయంగా కల్వర్టులు..
- పట్టించుకోని ఎన్నెస్పీ పంచాయతీ రాజ్ అధికారులు



ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు



తనికెళ్ల బోడియా తండాల మధ్య ఎన్‌ఎస్పీ ప్రధాన కాల్వపై కూలిన రక్షణ గోడ

కొణిజర్ల: సాగర్ కాల్వపై రక్షణ లేని కల్వర్టులు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. మండలంలోని తనికెళ్ల నుంచి బోడియా తండా వెళ్లే రహదారిలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ప్రధాన కాల్వపై నిర్మించిన బ్రిడ్జి రక్షణ గోడలు దెబ్బతిని కూలిపోయాయి. తనికెళ్ల మీదుగా ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం మండలాలకు చెందిన పలు గ్రామాలకు వెళ్లేందుకు ఇది దగ్గరి దారి కావడంతో నిత్యం వందలాది వాహనదారులు ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తుంటారు. రక్షణ గోడ దెబ్బతినడం వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనికి తోడు సాగర్ కాల్వ బ్రిడ్జి నిర్మించిన చోటే రోడ్డు మలుపు ఉండటంతో రక్షణ గోడ కనిపించిక పలువురు ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కల్వర్టు సైతం ఇరుకుగా ఉండటంతో ట్రాఫిక్‌కు కూడా అంతరాయం జరుగుతుంది. ఇటీవల కాలంలో బోడియాతండా సమీపంలోని గుట్టల నుంచి భారీ మొత్తం లో మట్టి తోలకాలు చేపట్టారు. ఈ క్రమంలో పలు వాహనాలు కల్వర్టును ఢీకొని రక్షణ గోడ కూలిందని స్థానికులు చెబుతున్నారు. అటు ఎన్‌ఎస్‌పీ అధికారులుకానీ, ఇటు పంచాయతీ రాజ్ అధికారులు కానీ రక్షణగోడ గురించి పట్టించుకోవడం లేదు. గోడ పూర్తిగా కూలి పోయి ఉండటంతో ద్విచక్రవాహన దారులు ఏదైనా జరగరానిది జరిగితే వాహనం తో సహా కాల్వలో పడే ప్రమాదం ఉంది. స్కూల్ బస్సులు సైతం బోడియా తండా మీదుగా గణేశ్వరం వరకు పోయి వస్తుంటాయి ఈ కల్వర్టు వద్ద భయం భయంగా వాహనాలు నడపాల్సి వస్తుందని ముఖ్యంగా రాత్రి పూట చీకటిలో కనిపించక ఎప్పుడు కాల్వలో పడి పోతామో అన్న భయంతో వాహనాలు నడుపుతున్నామని వాహన దారులు చెబుతున్నారు. అధికారులు ఇప్పటికైనా పట్టించుకుని సాగర్ ప్రధాన కాల్వ పై బ్రిడ్జి పై కూలిన రక్షణ గోడలను తిరిగి నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నాయి...



సాగర్ కాల్వ బ్రిడ్జి పై రక్షణ గోడ కూలి పోయి ప్రమాదకరంగా తయారైంది. రోజూ ఏదోఒక ప్రమాదం జరుగుతునే ఉంది. ఇప్పటికే ఎన్‌ఎస్‌పీ అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. కనీసం పంచాయతీ రాజ్, అర్ అండ్‌బీ అధికారులైనా పట్టించుకోవాలి. ఇప్పటికైనా సంబంధిత అదికారులు స్పందించి రక్షణ గోడ నిర్మించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

– సత్యనారాయణ, తనికెళ్ల

రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు తప్పనిసరి



అవగాహన కల్పిస్తున్న సీఐ వెంకటేష్

పెనుబల్లి : పెనుబల్లి మండలంలోని రెస్టారెంట్లు, దాబాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సత్తుపల్లి రూరల్ సీఐ ఎన్.వెంకటేష్ సూచించారు. సోమవారం వీయంబంజర్ పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని అన్ని రెస్టారెంట్లు, దాబాల నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని, తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఒక వారం వ్యవధిలో ఏర్పాటు చేసుకోవాలని లేకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి రూరల్ సీఐ ఎన్ వెంకటేష్, సిబ్బంది, రెస్టారెంట్ల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరాలు



మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు, రాజులదేవరపాడు గ్రామాల్లో సోమవారం నిర్వహించిన పశు వైద్యశిబిరాలు విజయవంతమయ్యాయి. జాతీయ సేవా పథకంలో భాగంగా పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్, పశు సంవర్ధక శాఖ ఖమ్మం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాలను మాజీ సర్పంచ్‌లు కాంగ్రెస్ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నర్సింహారావు, జంగా పుల్లారెడ్డి, ఎంపీటీసీ తల్లపురెడ్డి ప్రవల్లిక, సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి, పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉదయ్ కుమార్ ప్రారంభించారు. పశువులకు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సహాయ సంచాలకులు డా.ప్రదీప్ కుమార్, పశువైద్యాధికారులు వంశీ, డాక్టర్ కృష్ణారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనిటీ పోలీసింగ్‌పై అవగాహన

కల్లూరు: కల్లూరులో సోమవారం స్థానిక చంద్రపట్ల క్రాస్ రోడ్డు వద్ద వాహన చోదకులకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్‌పై అవగాహన నిర్వహించారు. ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్ పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడుపకూడదన్నారు. హెడ్ కానిస్టేబుల్ రామారావు, కానిస్టేబుల్స్ విజయకాంత్, శ్రీనివాసరావు, రవి, పుల్లారావు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేను అగౌరవపరచలేదు'



మాట్లాడుతున్న నాయకులు

తల్లాడ: ఎమ్మెల్యే మట్టా రాగమయిని మాజీ ఎమ్మెల్యే సండ్ర విమర్శించడం, అగౌరవ పరచలేదని స్థానిక నాయకులే వారి ప్రాబల్యాన్ని పెంచుకొనేందుకు అర్ధ రహిత ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మండలంలోని నారాయణపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో ఎన్నికల కోడ్ వచ్చి ఆగిన పనులను కొనసాగించామని మాత్రమే చెప్పారనీ, ఎమ్మెల్యే పనులు ఆపినట్లుగా చెప్పలేదన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, తల్లాడ సొసైటీ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, నాయకులు దుగ్గిదేవర వెంకట్‌లాల్, శీలం కోటారెడ్డి మాజీ ఎంపీపీ కాంపల్లి రాము, నాయకులు వజ్రాల రామిరెడ్డి, గుండ్ల వెంకటేశ్వర్లు, సంగసాని శ్రీనువాసరావు పాల్గొన్నారు.

అల్పాహారం వితరణ



వేంసూరు: అల్పాహారం అందజేస్తున్న ఉపాధ్యాయులు

వేంసూరు: మండల పరిధిలోని కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు అల్పాహార ఏర్పాటుకు ఎంపీ, హెటిరో డ్రగ్స్ అధినేత బండి పార్థసారథిరెడ్డి రూ.50,400 వితరణగా అందించారు. అదే విధంగా పదవ తరగతి ఉత్తమ గ్రేడ్ సాధించిన విద్యార్థులకు రూ.10 వేలు, ఆటల నిర్వాహణకు రూ.12,500 అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం గోలి మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
కల్లూరు రూరల్: మండలంలోని పేరువంచ ఉన్నత పాఠశాలలోని పదో విద్యార్థులకు తోపుడుబండి స్వచ్ఛంద సంస్థ అధినేత ఎండి.సాధిక్‌అలీ అల్పాహార నిమిత్తం రూ.పదివేలు వితరణ చేశారు. హెచ్ఎం సుదర్శన్, ఉపాధ్యాయులు సోమేశ్వరావు, మౌలాలీ,శ్రీనివాసరావు, శిరీష, సుజాత, రామానాయక్ పాల్గొన్నారు.
పెనుబల్లి : మండలపరిధిలోని కుప్పెనకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామ పెద్దలు అల్పాహారం పంపిణీ చేశారు. హెచ్ఎం పి.శ్రీనివాసరావు, ఆళ్ల అప్పారావు, పసుమర్తి విశ్వనాథం, శ్రీనివాసరావు, రామకృష్ణారెడ్డి, పసుమర్తి ఉమా మహేశ్వరరావు, వెంకయ్య పాల్గొన్నారు.
మధిరరూరల్: దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు అల్పాహారానికి వితరణ ఇచ్చారు. సొసైటీ అధ్యక్షుడు కోట వెంకటకృష్ణ(కెవీకే)యూత్ రూ.15 వేలను ప్రధానోపాధ్యాయుడు ముమ్మా వెంకటేశ్వరరావుకు యూత్ సభ్యులు అందజేశారు.
బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఎంపీటీసీ పిల్లలమర్రి మహేశ్వరి అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బందం నాగేశ్వరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మధిరరూరల్: నగదు అందజేస్తున్న కేవీకే యూత్

ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలి

సత్తుపల్లిరూరల్: అంకితభావంతో పని చేస్తూ బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు ఉద్యోగులందరూ కృషి చేయాలని సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు అన్నారు. సత్తుపల్లిలోని జేవీఆర్ ఓసీలో సోమవారం జరిగిన మల్టీ డిపార్ట్‌మెంట్ టీమ్ మీటింగ్‌లో మాట్లాడారు. ప్రతీ ఒక్కరు నిజాయితీతో సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని, సింగరేణి సంస్థలో జేవీఆర్ ఓసీ అత్యధిక బొగ్గు ఉత్పత్తి చేస్తున్నందుకు గర్వపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జేవీఆర్ ఓసీ పీఓ ఎస్.వెంటాచారి, ఏజీఎం(ఫైనాన్స్) కె.హనా సుమలత, డీజీఎం (ఐఈడీ) ఎస్.యోహాన్, ప్రాజెక్టు ఇంజనీర్ లక్ష్మణమూర్తి, మేనేజర్ నర్సింహారావు, రక్షణాధికారి రాందాస్, సీనియర్ పీఓ కె.దేవదాస్, ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

10న టాలెంట్ టెస్ట్

మధిర: మధిర పట్టణంలోని భరత విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 10న ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు మెగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్టు భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం పాఠశాలలో టాలెంట్ టెస్ట్ పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు, ఉమ, కటికల రవీందర్‌రెడ్డి, స్రవంతి ఉన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

బోనకల్: ఫిబ్రవరి 11, 12 తేదీల్లో ఖమ్మంలో జరగబోయే టీపీటీఎఫ్ ద్వితీయ విద్యా, వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మహాసభ పోస్టర్లను నాయకులు సోమవారం ఆవిష్కరించారు. టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ యాకూబ్‌పాషా, జిల్లా కౌన్సిలర్ బండారు వెంకన్న, సత్యజిత్, రామ్‌రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పరిశీలన..



పంటను పరిశీలిస్తున్న ఏఓ

కొణిజర్ల: మండలంలోని పల్లిపాడు, లాలాపురం గ్రామాల్లో ఆడ మగ రకం మొక్కజొన్న పంటలను ఏఓ డి.బాలాజీ సోమవారం పరిశీలించారు. ఒక ప్రముఖ కంపెనీ పేరుతో కొంతమంది దళారులు రైతులకు విత్తనాలు అమ్మగా వాటిని సాగు చేసిన రైతులు సరైన దిగుబడి రాక నష్టపోగా మక్క బొండలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పల్లిపాడులో 68 ఎకరాలలో రైతులు ఆడ మగ రకం మక్కలు సాగు చేసినట్లు తెలిపారు. రైతులు నష్టపోయినట్లు ఏమీ ఫిర్యాదు చేయలేదన్నారు. పంటల వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

శుభలేఖలు పంపిణీ

కల్లూరురూరల్: తెలంగాణ రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ్ముడు ప్రసాద్ రెడ్డి తనయుడు రోహిత్‌రెడ్డి వివాహ శుభలేఖ పత్రికలను కల్లూరులోని అన్ని ప్రభుత్వ శాఖ అధికారులకు సోమవారం పంపిణీ చేశారు. నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మట్టూరి జనార్దన్, కాటేపల్లి కిరణ్, యాస వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ జీవితం ఆదర్శం..

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్: దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ జీవితం యువతకు ఆదర్శ ప్రాయమని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ అన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో సోమవారం భగత్‌సింగ్ విగ్రహ నిర్మాణ కరపత్రాన్ని ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. దేశం కోసం చిన్న వయస్సులోనే ఉరితాళ్లను ముద్దాడిన మహోన్నత యోధులు భగత్‌సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ, డాక్టర్ మట్టా దయానంద్, పింగళి సామేల్, షేక హమీద్, కంభంపాడు సత్యనారాయణ, ప్రభాకర్, రంజాన్‌బీ, కృష్ణ, సాయి, రమేష్, ప్రసాద్, వెంకటేష్, చైతన్య, రాజు పాల్గొన్నారు.

ప్రజలు అన్నీ గమనిస్తున్నారు..



సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటవీరయ్య

సత్తుపల్లిటౌన్: నియోజకవర్గంలో గత పదిహేనేళ్ల పాలన ఎలా ఉందో.. ఇప్పుడు ఏం జరుగుతుందో ప్రజలు అంతా గమనిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మండలంలోని గంగారం వాసుగార్డెన్స్‌లో సోమవారం మండలంలోని తాజా మాజీ సర్పంచ్‌లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంయమనంతో ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సమయం ఇచ్చి బలమైన ప్రతిపక్షంగా తప్పనిసరిగా ప్రజాక్షేత్రంలో ప్రజా గొంతుకను వినిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా హైమావతి, జెడ్పీటీసీ కూసంపూడి రామారావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, తుంబూరు కృష్ణారెడ్డి, మందపాటి శ్రీనివాసరెడ్డి, మోదుగు పుల్లారావు, దొడ్డా శంకర్‌రావు, మందలపు నాగమణి, తుంబూరు సరస్వతి, పెద్దిరెడ్డి పురుషోత్తం, ఒగ్గు శ్రీనివాసరెడ్డి, బంగారావు శర్మ, మోరంపూడి ప్రసాద్, ప్రభాకర్, కంచర్ల నాగయ్య, రమాదేవి, వాణి, మాధురి మధు, విజయ, ఖాదర్‌పాషా, అనిల్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కారమవుతాయి..



పెన్షనర్లను సన్మానం..

సత్తుపల్లిరూరల్: పదేళ్లపాటు పెన్షనర్ల సమస్యలేవి పరిష్కారం కాలేదని కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెన్షనర్ల సమస్యలు చెప్పుకోగలుగుతున్నామని పరిష్కారమవుతాయనే నమ్మకం కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కల్యాణం కృష్ణయ్య అన్నారు. సోమవారం సత్తుపల్లిలోని సంఘ భవనంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం కేశవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రధాన కార్యదర్శి బద్రుద్దీన్, కృష్ణయ్య ఆర్థిక నివేదికలను ప్రవేశపెట్టిన తర్వాత సమావేశంలో తీర్మానాలు చేశారు.ప్రముఖ గాయని బేగంతో పాటు సీనియర్ విశ్రాంత ఉద్యోగులను సత్కరించారు. ఇటీవల జరిగిన సత్తుపల్లి యూనిట్ స్థాయి వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, నాయకులు కేశవరెడ్డి, బద్రుద్దీన్, చెంచిరెడ్డి, సుబ్బారావు, మధుసూదన్‌రాజు, ప్రకాశరావు, వెంకటరత్నం, కృష్ణయ్య, సాంబశివరెడ్డి, దాసు, వాణి, కమలకుమారి, చెంచిరెడ్డి, సుబ్బయ్య, రాఘుపతిరెడ్డి, శరత్‌బాబు పాల్గొన్నారు.

సమ్మెకు సంపూర్ణ మద్దతు



మాట్లాడుతున్న పోటు ప్రసాద్

మధిర: కార్మిక, ప్రజావ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మెకు సీపీఐ జిల్లా సమితి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. సోమవారం మధిర మండల, పట్టణ కమిటీల ఉమ్మడి కార్యవర్గ సమావేశం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి, బెజవాడ రవిబాబు, మండల కార్యదర్శి వూట్ల కొండలరావు, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, నాయకర్, శ్రీను, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.
ఏన్కూరు: దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల రాములు కోరారు. సమ్మె నోటీసును సోమవారం డాక్టర్ మౌనికకు అందజేశారు. ఆశవర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బాణోతు అమల, ఇనపనూరి అనురాధ, లక్ష్మీ, మౌనిక, భవాని పాల్గొన్నారు.

సన్మానం

ముదిగొండ: మండలంలోని వల్లభిలో పంచాయతీ పాలకమండలి సభ్యులను జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు సోమవారం సన్మానించారు. ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పీటీసీ పసుపులేటి దుర్గ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకట్ గౌడ్, మాజీ సర్పంచ్ మరియమ్మ పాల్గొన్నారు.
తల్లాడ: మండలంలోని గొల్లగూడెం తాజా మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు నారపోగు వెంకటేశ్వర్‌రావు, విలాసాగరం మణెమ్మలను సన్మానించారు. బీసీ సెల్ అధ్యక్షులు కోదూరి వీరకృష్ణ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్నేపల్లి అశోక్, గ్రామ కార్యదర్శి చిలుకూరి యాకయ్య, గుండ్ల బాలక్రిష్ణ, వెంకటేశ్వర్లు, సురేష్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు ..

చింతకాని: మండల పరిధిలోని తిరుమలాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన అంబటి శాంతయ్యను పాఠశాలలో సోమవారం సన్మానించారు. అలాగే ఇదే పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ముత్తినేని నాగేశ్వరరావు, పార్ట్‌టైం స్వీపర్ బెల్లంకొండ పుల్లయ్యను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వీరపనేని శ్రీనివాసరావు, నాగులవంచ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, హెచ్ఎం బాబురావు, ఉపాధ్యాయులు అబ్దుల్ జాన్, సుంకర స్వాతి, షేక్ కరీముల్లా, గ్రామ పంచాయతీ కార్యదర్శి మరీదు రాధిక, అంగన్‌వాడీ టీచర్ సీతారత్నం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

చింతకాని: మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో సీసీ రోడ్డుకు ఎంపీటీసీ బొర్రా ప్రసాద్‌రావు సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రత్యేకాధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్, మాజీ సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య, మాజీ ఉపసర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రవీందర్, గ్రామపెద్దలు శేషగిరిరావు, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, రాజేష్, రామారావు, నాగేశ్వరరావు, నాగులవంచ సొసైటీ డైరెక్టర్ పరిమిత పాల్గొన్నారు.

పిల్లలు బడిలోనే ఉండాలి

ఏన్కూరు: పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలని ఎంపీడీఓ వేణుమాధవ్ కోరారు. మండల పరిధిలోని గ్రామాల్లో పాఠశాలకు హాజరుకాని విద్యార్థుల ఇళ్లకు ఎంపీడీఓ, ఉపాధ్యాయులు సోమవారం వెళ్లారు. ఉపాధ్యాయులు శ్రీధర్, రవి పాల్గొన్నారు.

కరాటేలో ప్రతిభ

సత్తుపల్లిటౌన్: కరాటే మాస్టర్ శ్రీకాంత్ స్మారకంగా నిర్వహించిన 11వ జాతీయ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో సత్తుపల్లి విద్యార్థులు ప్రతిభ చూపారు. స్థానిక వీవీ విద్యాలయం విద్యార్థులు కటా విభాగంలో గోల్డ్‌మెడల్, సిల్వర్ మెడల్ సాధించారు. ఈ మేరకు కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ గోరింట్ల వంశీకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు. స్థానిక టాలెంట్ స్కూల్ విద్యార్థి దారావత్ హర్షిత్ ఫైటింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించగా కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ, ఇన్‌చార్జ్ శంకర్ అభినందించారు.

మురుగునీటి కాల్వ పూడ్చివేత..

- వీధుల్లోకి పోటెత్తిన మురుగు



వీధుల్లోకి పోటెత్తిన మురుగునీరు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని మురుగునీరంతా వేశ్యకాంతాల చెరువులోకి ప్రవహించే తూము కాలువకు అడ్డంగా మట్టితో పూడ్చి వేయటంతో సోమవారం హనుమాన్‌నగర్ వీధుల్లోకి మురుగునీరు పోటెత్తింది. దీంతో ఆ కాలనీ వాసులు ఆందోళనకు దిగారే. పట్టణంలోని హనుమాన్‌నగర్ శివారులోని కాలువ ద్వారా వెళ్లే మురుగునీటికి కాలువను ఆదివారం మట్టితో అడ్డంగా పూడ్చివేశారు. దీంతో ఊళ్లో నుంచి వచ్చిన మురుగునీరంతా హనుమాన్‌నగర్‌లోని వీధుల్లోకి పోటెత్తాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ కె.సుజాత, చైర్మన్ కూసంపూడి మహేష్ అక్కడికి చేరుకొని ప్రత్యామ్నాయ కాలువ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. జేసీబీ సహాయంతో కాలువను పునరుద్ధరించారు. కాగా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరారు.